


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక



సోమవారం 13-04-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 301 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం

### 4.6 తీవ్రతతో వణికిన హిందూకుష్ ప్రాంతం




**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఆఫ్ఘనిస్తాన్‌లో ఆదివారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5:29 గంటలకు భూమి కంపించిందని, భూ అంతర్భాగంలో 150 కిలోమీటర్ల లోతులో దీని కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రధానంగా హిందూకుష్ పర్వత ప్రాంతం (భూకంప ప్రభావిత ప్రాంతం)లో ఉండటం, భారత, యురేసియన్ టెక్టోనిక్ ప్లేట్ల ఘర్షణ కారణంగా ఇక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గుమందు బ్యాన్!



**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం):** చిన్నారుల ఆరోగ్యం దృష్ట్యా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 'డ్రాఫ్ట్ నేషనల్ ఫార్ములరీ ఆఫ్ ఇండియా 2026'లో భాగంగా.. రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు, జలుబు సిరప్‌లను ప్రిస్క్రైబ్ చేయకూడదని, అమ్మకుండా బ్యాన్ విధించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

## పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీలకు త్రీ-లైన్ విప్ జారీ




- ఏప్రిల్ 16-18 కీలకం
- ఎంపీలకు హాజరు తప్పనిసరి
- కీలక బిల్లులకు సిద్ధం
- మహిళా బిల్లుపై

ఫోకస్పార్లమెంట్‌లో ఉత్కంఠ

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో అధికార భారతీయ జనతా పార్టీ తమ ఎంపీలకు అత్యంత కఠినమైన 'త్రీ-లైన్ విప్' జారీ చేసింది. ఏప్రిల్ 16 నుండి 18 వరకు లోక్‌సభ, రాజ్యసభలోని బీజేపీ ఎంపీలందరూ తప్పనిసరిగా సభలో ఉండాలని పార్టీ ఆదేశించింది. ప్రభుత్వం కొన్ని కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించుకునే అవకాశం ఉన్నందున, సభ్యులందరూ సభకు హాజరై ప్రభుత్వానికి మద్దతు తెలపాలని పార్టీ చీఫ్ విప్ స్పష్టం చేశారు. ఈ మూడు రోజులు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈసారి సమావేశాల్లో అందరి దృష్టి ప్రధానంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు, దాని తదుపరి పరిణామాలపైనే ఉంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం కోటాను కల్పించే ఈ చారిత్రాత్మక బిల్లుకు సంబంధించి నియోజకవర్గాల పునర్విభజన, జనాభా గణన ప్రక్రియపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది

## విశాఖలో మరో కీలక మైలురాయి

### మంత్రి నారా లోకేశ్ హర్షం



**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఏపీని సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా మరో కీలక మైలురాయిని అధిగమించిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఐటీ రంగంలో ఒక మహత్తర ముందడుగని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి, రాష్ట్రాన్ని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలపాలనే తపన ప్రతిరోజూ తమను ఆశ్చర్యపరుస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

"వెల్‌కమ్ టు వైజాగ్ ఐబీఎం" అంటూ మంత్రి స్వాగతం

ప్రపంచ ఐటీ దిగ్గజం ఐబీఎం విశాఖపట్నంలో తన కార్యకలాపాలను ప్రారంభించనుండటంపై ఆనందం వ్యక్తం చేసిన లోకేష్ "వెల్‌కమ్ టు వైజాగ్ ఐబీఎం" అంటూ సోషల్ మీడియా వేదికగా స్వాగతం పలికారు.

## చంద్రబాబు డైరెక్షన్‌లోనే రేవంత్ పాలన, కాళేశ్వరంపై కుట్రలు: జీవన్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం):** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ప్రముఖ న్యూస్ ఛానల్ తో మాట్లాడుతూ.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా కాకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో నడుస్తోందని ఆయన ఆరోపించారు.

# రైతులకు భారీ ఊరట

## సాదాబైనామాల పరిష్కారం ప్రారంభం

- ❑ నిబంధనల సవరణతో లైన్ క్లియర్
- ❑ అఫిడవిట్ రూల్ సడలింపు
- ❑ లక్షల దరఖాస్తులకు ఊపిరి
- ❑ ఆర్డీవోల విచారణ ప్రారంభం
- ❑ తిరస్కరించిన దరఖాస్తులకు అవకాశం
- ❑ భూ భారతి చట్టం అమలు
- ❑ తహసీల్దార్ల నోటీసులు జారీ
- ❑ 30 రోజుల్లో క్లియర్ అవకాశం




మిగతాది 2 లో..

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణలో సాదాబైనామాలు క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. భూమి అమ్మినవారు, కొన్న వారు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలని గతంలో తీసుకువచ్చిన నిబంధనతో.. చాలా మంది రైతుల సాదాబైనామా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యారు. దీంతో చాలా మంది రైతుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే ఈ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. ఈ క్రమంలోనే సాదాబైనామాల పరిష్కారాలు తాజాగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్న సాదాబైనామా క్రమబద్ధీకరణకు మార్గం సుగమం అయింది.

రెవెన్యూ డివిజన్ ఆర్డీఓ విచారణాధికారిగా సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన కొనసాగుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సాదాబైనామా కోసం 2020 అక్టోబరు-నవంబరులో తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 లక్షల మంది రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తులు అందాయి. ఆ దరఖాస్తులన్నింటినీ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఆఫీస్ ఆన్‌లైన్ ద్వారా జిల్లా కలెక్టరేట్లకు ట్రాన్స్‌ఫర్ చేసింది. అయితే.. 2023లో కొన్ని దరఖాస్తులను ఆయా జిల్లాల కలెక్టర్లు తిరస్కరించారు.

2025లో భూముల క్రయవిక్రయదారులు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన.. కూడా కొన్ని దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. ఈ క్రమంలోనే 9 లక్షల దరఖాస్తుల్లో కేవలం 7 వేలు మాత్రమే పరిశీలన పూర్తిచేశారు. 2014 కంటే ముందు అమ్మిన భూమికి.. భూమిని అమ్మినవారు ఇప్పుడు అఫిడవిట్‌లు ఇచ్చేందుకు ముందుకు రాకపోవడంతో కొన్ని జిల్లాల్లో భారీగా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యారు. అయితే.. గత నెల రెవెన్యూ శాఖ.. ఈ నిబంధనలను సవరించడంతో సాదాబైనామాల పరిష్కారానికి లైన్ క్లియర్ అయింది. ఇందులో భాగంగానే గతంలో తిరస్కరించిన సాదాబైనామా దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్లకు వినతులు వెల్లువెత్తుతున్నాయి.

## ఇంటర్ ఫలితాలు విడుదల

- బాలికలదే ఆధిక్యం
- ఫస్ట్ ఇయర్ 66.02% పాస్
- సెకండ్ ఇయర్ 70.58% పాస్
- ప్రభుత్వ కాలేజీల్లో మెరుగుదల
- త్వరలో సప్లిమెంటరీ పరీక్షలు




2 లో

## దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శాంతి సస్పెండెడ్



**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం):** దేవాదాయాశాఖ అధికారిణి కె. శాంతి సస్పెండ్ కు గురయ్యాడు. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. శాంతి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని సమాచారం రావడంతో.. ఏప్రిల్ 6వ తేదీన ఆమెపై కేసు నమోదు చేశారు.

## విద్యార్థులకు అలర్ట్.. ఏపీ ఇంటర్ ఫలితాలు ఎప్పుడంటే ?



న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్. ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఆదివారం తెలంగాణ ఇంటర్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. మరో వారం రోజుల్లో ఏపీ ఫలితాలను కూడా విడుదల కానున్నాయి. అంటే దాదాపుగా ఏప్రిల్ 18 లేదా 19వ తేదీలలో ఏపీ ఇంటర్ రిజల్ట్స్ విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నారు అధికారులు. ఇప్పటికే వాల్యుయేషన్ ప్రక్రియ పూర్తి చేసిన ఏపీ విద్యాశాఖ, ప్రస్తుతం ఫలితాలను విడుదల చేసేందుకు అవసరమైన తతంగం పూర్తి చేస్తోంది. ఈ నెల 16వ తేదీ నాటికి ఇంటర్ ఫలితాలకు సంబంధించిన ప్రాసెస్ మొత్తం ఫినిష్ చేసే దిశగా అడుగులు వేస్తోంది. అన్నీ కుదిరితే ఏప్రిల్ 18 లేదా 19 తేదీలలో ఇంటర్ ఫలితాలు కచ్చితంగా రిలీజ్ కానున్నాయి. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 23వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ సారి ఇంటర్ ఫస్టియర్ కు కొన్ని మార్పులు చేశారు. అందుకే పరీక్షల నిర్వహణతో పాటు వ్యాల్యూయేషన్ కొంత ఆలస్యం అయిందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శాంతి సస్పెండెడ్

న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): దేవాదాయాశాఖ అధికారిణి కె. శాంతి సస్పెండ్ కు గురయ్యాడు. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. శాంతి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని సమాచారం రావడంతో.. ఏప్రిల్ 6వ తేదీన ఆమెపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 7వ తేదీ ఉదయం నుంచి ఆమెకు సంబంధించిన ఇళ్లు, ఆఫీసుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.1.37 కోట్ల వరకూ ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు గుర్తించారు. అదేరోజున శాంతిని అరెస్ట్ చేసి.. కోర్టులో హాజరు పరచగా.. ఈనెల 21 వరకూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో శాంతిని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

ఏపీ సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలకు పైగా కస్టడీలో ఉంటే.. వాళ్లను సస్పెండ్ చేయాలి. ఈ మేరకుశాంతిని విధుల నుంచి సస్పెండ్ చేశామని, ఏప్రిల్ 7 నుంచి ఆమె విధుల్లో లేరని కమిషనర్ ఆదేశాల్లో పేర్కొన్నారు. తమ అనుమతి లేకుండా ఆమె హెడ్ క్వార్టర్ ను వదిలి వెళ్లకూడదని పేర్కొన్నారు.

## రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గుమందు బ్యాన్!

న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): చిన్నారుల ఆరోగ్యం దృష్ట్యా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 'డ్రాఫ్ట్ నేషనల్ ఫార్ములరీ ఆఫ్ ఇండియా 2026'లో భాగంగా.. రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు, జలుబు సిరప్‌లను ప్రిస్క్రైబ్ చేయకూడదని, అమ్మకుండా బ్యాన్ విధించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. గత కొన్ని సంవత్సరాలుగా, ముఖ్యంగా 2025లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో కలుషిత దగ్గు సిరప్‌ల కారణంగా జరిగిన చిన్నారుల మరణాల నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది.

ఈ ప్రతిపాదిత నిబంధనల ప్రకారం.. ఐదేళ్ల లోపు వారికి సాధారణంగా దగ్గు మందులను సిఫార్సు చేయవద్దు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో మందులు ఇవ్వాల్సి వస్తే, అవి కేవలం అర్హులైన వైద్యుల పర్యవేక్షణలో, ఖచ్చితమైన డోసేజ్‌తో, అతి తక్కువ కాలం మాత్రమే వాడాలని స్పష్టం చేస్తున్నారు. మల్టిపుల్ డ్రగ్ కాంబినేషన్లు ప్రాణాంతకమయ్యే అవకాశం ఉన్నందున వాటిని పూర్తిగా నివారించాలని సూచిస్తున్నారు. చిన్నారులకు వచ్చే సాధారణ దగ్గు, జలుబు వంటివి చాలా సందర్భాల్లో 'సెల్ఫ్-లిమిటింగ్' అని, వాటి కోసం రసాయనాలతో కూడిన మందులు అవసరం లేదని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. రెండేళ్ల లోపు పిల్లల దగ్గుకు ఆవిరి పట్టడం, ముక్కును శుభ్రపరచడం, గోరువెచ్చని నీరు, ద్రవాహారం ఇవ్వడం వంటి హోం రెమెడీలను పాటించడం మేలని చెబుతున్నారు. ఈ డ్రాఫ్ట్ నిబంధనలు త్వరలో దేశవ్యాప్తంగా అధికారికంగా అమలు కానున్నాయి. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు దీనిపై అడ్వైజరీలు జారీ చేశాయి.

## చంద్రబాబు డైరెక్షన్‌లోనే రేవంత్ పాలన, కాళేశ్వరంపై కుట్రలు: జీవన్ రెడ్డి

న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ప్రముఖ న్యూస్ ఛానల్ తో మాట్లాడుతూ.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా కాకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో నడుస్తోందని ఆయన ఆరోపించారు. కేవలం చంద్రబాబు మెప్పు పొందడం కోసమే రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తున్నారని, ఇందులో భాగంగానే మేడిగడ్డ బ్యారేజీని ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.

అలాగే మేడిగడ్డ బ్యారేజీకి వెంటనే మరమ్మతులు చేపట్టకుండా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను వంచిస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. "మేడిగడ్డ రిపేర్లు చేయకుండా కాలయాపన చేయడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు గండి పడుతోంది. ఎల్ నినో ప్రభావం పడి, రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడితే మేడిగడ్డ లేని లోటు ఏంటో ప్రజలకు అప్పుడు స్పష్టంగా అర్థమవుతుంది. ఆ సమయంలో ప్రజలు పడే ఇబ్బందులను చూసి రేవంత్ రెడ్డిని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదు" అని ఆయన హెచ్చరించారు.

కరువు ముప్పుపై హెచ్చరిక..

కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయడం వల్ల భవిష్యత్తులో సాగునీరు, తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర రైతాంగాన్ని బలి చేయొద్దని, వెంటనే మేడిగడ్డ బ్యారేజీ పై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## విశాఖలో మరో కీలక మైలురాయి.. మంత్రి నారా లోకేశ్ హర్షం

న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): ఏపీని సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా మరో కీలక మైలురాయిని అధిగమించిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఐటీ రంగంలో ఒక మహత్తర ముందడుగని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి, రాష్ట్రాన్ని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలపాలనే తపన ప్రతిరోజూ తమను ఆశ్చర్యపరుస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

"వెల్‌కమ్ టు వైజాగ్ ఐబీఎం" అంటూ మంత్రి స్వాగతం

ప్రపంచ ఐటీ దిగ్గజం ఐబీఎం విశాఖపట్నంలో తన కార్యకలాపాలను ప్రారంభించనుండటంపై ఆనందం వ్యక్తం చేసిన లోకేష్ "వెల్‌కమ్ టు వైజాగ్ ఐబీఎం" అంటూ సోషల్ మీడియా వేదికగా స్వాగతం పలికారు. ఐబీఎం వంటి ప్రతిష్టాత్మక సంస్థ రాకతో విశాఖకు మరిన్ని ఐటీ పెట్టుబడులు వస్తాయని, తద్వారా నగరం అంతర్జాతీయ ఐటీ మ్యాప్‌లో మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో ఉత్తరాంధ్ర యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని నారా లోకేష్ తెలిపారు.

ఐటీ రంగానికిచిరునామాగా విశాఖ

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిని పరుగులు పెట్టించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని లోకేష్ స్పష్టం చేశారు. ఐటీ రంగానికి విశాఖపట్నం చిరునామాగా మారుతుంటే, అత్యాధునిక క్వాంటం టెక్నాలజీతో అమరావతి గ్లోబల్ సెంటర్‌గా ఎదుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా చజప్త్రశీశీంమాజూవవసజప్త్రశీశీంహూూ అనే హ్యాష్‌ట్యాగ్‌తో లోకేష్ తన ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఏపీ అభివృద్ధి బాటలో వేగంగా దూసుకుపోతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

## ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం
### 4.6 తీవ్రతతో వణికిన హిందూకుష్ ప్రాంతం



న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): ఆఫ్ఘనిస్తాన్‌లో ఆదివారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5:29 గంటలకు భూమి కంపించిందని, భూ అంతర్భాగంలో 150 కిలోమీటర్ల లోతులో దీని కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రధానంగా హిందూకుష్ పర్వత ప్రాంతం (భూకంప ప్రభావిత ప్రాంతం)లో ఉండటం, భారత, యురేసియన్ టెక్టోనిక్ ప్లేట్ల ఘర్షణ కారణంగా ఇక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

విపత్తు గుప్పిట్లో ఆఫ్ఘన్ – భారత్ మానవతా దృక్పథం

గడిచిన కొద్ది రోజులుగా ఆఫ్ఘనిస్తాన్‌ను ప్రకృతి వైపరీత్యాలు అతలాకుతలం చేస్తున్న విషయం తెలిసిందే. భూకంపాలతో పాటు భారీ వర్షాలు, వరదల కారణంగా ఇప్పటివరకు 35 మంది మరణించగా, 52 మంది గాయపడినట్లు అక్కడి విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. సుమారు 131 ఇళ్లు పూర్తిగా ధ్వంసం కాగా, వందలాది ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ క్లిష్ట సమయంలో భారత్ తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. బాధితుల కోసం కిచెన్ సెట్లు, హైజీన్ కిట్లు, ప్లాస్టిక్ షీట్లు, స్లీపింగ్ బ్యాగులు వంటి నిత్యావసర సామగ్రిని ఇప్పటికే భారత్ పంపిణీ చేసింది. "ఆఫ్ఘన్ ప్రజలకు భారత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

## పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీలకు త్రీ-లైన్ విప్ జారీ

న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో అధికార భారతీయ జనతా పార్టీ తమ ఎంపీలకు అత్యంత కఠినమైన 'త్రీ-లైన్ విప్' జారీ చేసింది. ఏప్రిల్ 16 నుండి 18 వరకు లోక్‌సభ, రాజ్యసభలోని బీజేపీ ఎంపీలందరూ తప్పనిసరిగా సభలో ఉండాలని పార్టీ ఆదేశించింది. ప్రభుత్వం కొన్ని కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించుకునే అవకాశం ఉన్నందున, సభ్యులందరూ సభకు హాజరై ప్రభుత్వానికి మద్దతు తెలపాలని పార్టీ చీఫ్ విప్ స్పష్టం చేశారు. ఈ మూడు రోజులు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఉత్కంఠ..

ఈసారి సమావేశాల్లో అందరి దృష్టి ప్రధానంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు, దాని తదుపరి పరిణామాలపైనే ఉంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం కోటాను కల్పించే ఈ చారిత్రాత్మక బిల్లుకు సంబంధించి నియోజకవర్గాల పునర్విభజన, జనాభా గణన ప్రక్రియపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. అయితే, ఈ బిల్లును సజావుగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా మహిళా సాధికారత దిశగా తమ నిబద్ధతను చాటుకోవాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే బీజేపీ తన ఎంపీలను అప్రమత్తం చేయడం, పార్లమెంట్‌లో మౌలిక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారనే సంకేతాలను ఇస్తున్నట్లు తెలుస్తుంది.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల




న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరం రిజల్ట్స్ ను ప్రభుత్వ సలహా దారు కెకె, ఇంటర్ సెక్రటరీ యోగితా రాణా రిలీజ్ చేశారు. జనరల్, ఒకేషనల్ కలిపి 70.58 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా నమోదైనట్లు తెలిపారు. ఫస్టియర్ మొత్తం విద్యార్థులు 4,89,123 మంది.. పాసైన విద్యార్థులు 3,23,807 మంది.. ఇంటర్ ఫస్టియర్ ఉత్తీర్ణత శాతం 66.02.. బాలికల ఉత్తీర్ణత 74.4 శాతం.. బాలుర ఉత్తీర్ణత 57.69 శాతం నమోదైనట్లు తెలిపారు.

సెకండియర్ మొత్తం విద్యార్థులు 5,07,948.. సెకండియర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు 3,58,490 మంది.. సెకండియర్‌లో ఉత్తీర్ణత శాతం 70.58.. బాలికల ఉత్తీర్ణత 78.65 శాతం.. బాలుర ఉత్తీర్ణత 62.5 శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ.. ప్రభుత్వ కాలేజీల్లో ఉత్తీర్ణత పెరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభంకానున్నట్లు తెలిపారు. దివ్యంగా విద్యార్థులకు స్కూటర్ లు అందజేయనున్నట్లు వెల్లడించారు. నెల రోజుల్లోనే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.

పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగాయి. ఈ ఎగ్జామ్స్ కు 9 లక్షల 97 వేల 75 మంది విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరంలో 4,89,126 మంది ద్వితీయ సంవత్సరంలో 5,07,949 మంది ఉన్నారు. మొత్తం 1495 పరీక్ష కేంద్రాలలో ఈ ఎగ్జామ్స్ జరిగాయి.

## తండ్రి కాదు.. వీడు 'మృగం'.. కన్న కూతురిపై అఘాయిత్యానికి పాల్పడ్డ రాక్షసుడు!



న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): రక్షణగా ఉండాల్సిన తండ్రే భక్షకుడిగా మారాడు. రక్త సంబంధాన్ని మరిచి, కనిపెంచిన కూతురిపైనే అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలంలోని ఒక గ్రామంలో చోటు చేసుకున్న ఈ అమానుష ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. సదరు నిందితుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే, కొంతకాలంగా తన పెద్ద కుమార్తెపై ఆ తండ్రి విచక్షణ కోల్పోయి అత్యాచారానికి పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో తండ్రి ప్రవర్తనపై అనుమానం వచ్చిన భార్య, అతడిని నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. తన కుమార్తెపై భర్తే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలుసుకున్న భార్య అతడితో తీవ్రంగా గొడవ పడింది. ఇంట్లో గొడవ పెద్దది కావడంతో, తన ఇద్దరు కుమార్తెల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారిని తీసుకుని తన పుట్టింటికి వెళ్లిపోయింది.

కడుపునొప్పితో ఆసుపత్రికి వెళ్తే వెలుగులోకి.. : పుట్టింటికి వెళ్ళిన రెండు రోజుల తర్వాత బాధిత బాలికకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో బంధువులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించగా, బాలికపై జరిగిన అఘాయిత్యం బయటపడింది. దీంతో షాక్‌కు గురైన కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మానవ మృగంలా ప్రవర్తించిన ఆ తండ్రిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# రైతులకు భారీ ఊరట
## సాదాబైనామాల పరిష్కారం ప్రారంభం

న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణలో సాదాబైనామాలు క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. భూమి అమ్మినవారు, కొన్న వారు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలని గతంలో తీసుకువచ్చిన నిబంధనతో.. చాలా మంది రైతుల సాదాబైనామా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యారు. దీంతో చాలా మంది రైతుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే ఈ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. ఈ క్రమంలోనే సాదాబైనామాల పరిష్కారాలు తాజాగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్న సాదాబైనామా క్రమబద్ధీకరణకు మార్గం సుగమం అయింది.

రెవెన్యూ డివిజన్ ఆర్డీఓ విచారణాధికారిగా సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన కొనసాగుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సాదాబైనామా కోసం 2020 అక్టోబరు-నవంబరులో తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 లక్షల మంది రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తులు అందాయి. ఆ దరఖాస్తులన్నింటినీ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఆఫీస్ ఆన్‌లైన్ ద్వారా జిల్లా కలెక్టరేట్లకు ట్రాన్స్‌ఫర్ చేసింది. అయితే.. 2023లో కొన్ని దరఖాస్తులను ఆయా జిల్లాల కలెక్టర్లు తిరస్కరించారు.

2025లో భూముల క్రయవిక్రయదారులు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన.. కూడా కొన్ని దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. ఈ క్రమంలోనే 9 లక్షల దరఖాస్తుల్లో కేవలం 7 వేలు మాత్రమే పరిశీలన పూర్తిచేశారు. 2014 కంటే ముందు అమ్మిన భూమికి.. భూమిని అమ్మినవారు ఇప్పుడు అఫిడవిట్‌లు ఇచ్చేందుకు ముందుకు రాకపోవడంతో కొన్ని జిల్లాల్లో భారీగా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యారు. అయితే.. గత నెల రెవెన్యూ శాఖ.. ఈ నిబంధనలను సవరించడంతో సాదాబైనామాల పరిష్కారానికి లైన్ క్లియర్ అయింది. ఇందులో భాగంగానే గతంలో తిరస్కరించిన సాదాబైనామా దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్లకు వినతులు వెల్లువెత్తుతున్నాయి.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సాదాబైనామాల క్రమబద్ధీకరణ తహసీల్దార్లు పూర్తి చేయగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ప్రకారం ఆ అధికారాలను ఆర్డీవోలకు కల్పించారు. తహసీల్దార్లు విచారణ నివేదిక పంపిస్తే.. వాటిని ఆర్డీవోలు పరిశీలించి భూ భారతి పోర్టల్లో భూమికి సంబంధించిన సమాచారాన్ని నమోదు చేసి హక్కులు కల్పిస్తున్నారు. దీంతో ప్రస్తుతం క్షేత్రస్థాయి చేపట్టిన విచారణలో వెల్లడైన విషయాలు కీలకంగా మారుతున్నాయి. సాదాబైనామా కోసం దరఖాస్తు చేసుకున్న భూములకు సరిహద్దుల్లో ఉండే రైతులకు తహసీల్దార్లు నోటీసులు జారీ చేస్తున్నారు. రైతు అఫిడవిట్ పూర్తి ఆధారాలతో పాటు 30 రోజుల పాటు అభ్యంతరాలేవీ రాకుంటే సాదాబైనామా క్రమబద్ధీకరణ సులువు అవుతుందని రెవెన్యూ వర్గాలు సూచిస్తున్నాయి.

## ఏపీ రాజధానిగా అమరావతి: మాజీ ఎంపీ వీ.హనుమంతరావు కీలక వ్యాఖ్యలు



న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వీ.హనుమంతరావు ఒక ఆసక్తికరమైన ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. తెలుగు రాష్ట్రాల మధ్య పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాల విషయంలో పరస్పర సహకారం ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కొత్త కంపెనీల ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పారిశ్రామికవేత్తలకు, వ్యక్తులకు పెద్దపీట వేస్తున్నామని వీహెచ్ గుర్తుచేశారు. ఇదే సూత్రాన్ని ఏపీ ప్రభుత్వం కూడా పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. "తెలంగాణలో పరిశ్రమల స్థాపనలో ఏపీ వారికి మేము తగిన అవకాశాలు కల్పిస్తున్నాం. ఇక్కడ ఎంతో మంది ఏపీ వ్యక్తులు వ్యాపారాలు సాగిస్తున్నారు. అదే విధంగా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కంపెనీల ఏర్పాటు విషయంలో తెలంగాణ వారికి కూడా సమాన అవకాశాలు కల్పించాలి. రెండు రాష్ట్రాల మధ్య పెట్టుబడులు, ఉపాధి విషయంలో సమతుల్యత ఉండాలి. అప్పుడే ఇరు రాష్ట్రాల యువతకు మేలు జరుగుతుంది" అని వీహెచ్ అభిప్రాయపడ్డారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్న తరుణంలో, ఇలాంటి ప్రతిపాదనలు చర్చనీయాంశంగా మారాయి. హైదరాబాద్ తరహాలోనే అమరావతి కూడా అభివృద్ధి చెందాలని కోరుకుంటూనే, అక్కడ తెలంగాణ పెట్టుబడిదారులకు, నిపుణులకు తలుపులు తీయాలని ఆయన కోరారు.

## మందుబాబులకు షాకివ్వనున్న ప్రభుత్వం.. లిక్కర్ రేట్లపై యుద్ధం ఎఫెక్ట్!



న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (ఇది కద నిజం): వచ్చే నెలలో లిక్కర్ ధరలు పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. అందుకోసం కావాల్సిన కసరత్తును మొదలుపెట్టింది. ధరలను నిర్ధారించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని సైతం ఏర్పాటు చేసింది. అందులో ఒక రిటైర్డ్ జడ్జి, ఒక రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్, ఒక ఆడిటర్ ఉన్నారు. ఈ కమిటీ మద్యం ఉత్పత్తిదారుల ప్రతిపాదనలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ ప్రక్రియ మొత్తం ఈ నెల చివర ముగియనుంది. వచ్చేనెలలో కొత్త మద్యం ధరలు అమలులోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

ప్రతి రెండేళ్లకు ఒకసారి..

రాష్ట్రంలో ప్రతి రెండేళ్లకూ ఒకసారి లిక్కర్ ధరలను సమీక్షించడం ఆనవాయితీ. బీఆర్ఎస్ హయాంలో 2023 మే నెలలో లిక్కర్ ధరలను పెంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గతేడాది 2025 మేలో లిక్కర్ రేట్లను సవరించాలని కంపెనీలు ఒత్తిడి చేశాయి. కానీ ప్రభుత్వం కొంత కాలం వరకు ఓపిక పట్టాలని చెప్పడంతో ఆ ప్రయత్నాలకు ఫుల్ స్టాప్ పడింది. కొన్ని రోజులుగా మద్యం ఉత్పత్తి కంపెనీలు రేట్లను సమీక్షించాలని కోరడంతో ప్రభుత్వం ధరల నిర్ధారణకు కమిటీని నియమించింది. ముగ్గురు సభ్యులతో కూడిన ఆ కమిటీ వచ్చేవారంలో తొలి సమావేశం నిర్వహించి, కంపెనీల ప్రపోజల్స్‌ను పరిశీలించనున్నట్లు తెలిసింది. ఈనెల చివరన కమిటీ తన పూర్తిస్థాయి నివేదిక అందిస్తుందని, వచ్చే నెలలో కొత్త మద్యం ధరలు అమలవుతాయని ఎక్సయిజ్ శాఖ వర్గాల్లో డిస్కషన్ జరుగుతున్నది.

యుద్ధం ఎఫెక్ట్ సైతం..

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ ప్రభావం లిక్కర్ కంపెనీలపై పడింది. దీంతో మద్యం సీసాల తయారీ ఖర్చు పెరిగిందని నిపుణులు అంటున్నారు. గ్యాస్ కొరత కారణంగా సీసాల తయారీ పరిశ్రమలు రేట్లను పెంచాయి. ఆ ప్రభావం మద్యం తయారీదారులపై పడటం వల్ల లిక్కర్ రేట్లను సవరించాలని కోరుతున్నాయి.

కేబినెట్ సబ్ కమిటీ గ్రీన్ సిగ్నల్..

అదనపు ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సైతం మద్యం ధరలను పెంచేందుకు సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిసింది. విమర్శలు రాకుండా అన్ని కోణాల్లో ఆలోచించి లిక్కర్ రేట్లను సవరించాలని సూచించినట్లు సమాచారం. లిక్కర్ రేట్లను 12-15 శాతానికి పెంచాలని కంపెనీలు విజ్ఞప్తులు చేస్తున్నాయి. కానీ అంత మేర ధరలను పెంచితే ప్రజల నుంచి విమర్శలు వచ్చే అవకాశం ఉంది. అందుకే మధ్యేమార్గంగా 3-5శాతం పెంచే అవకాశం ఉందని తెలిసింది. నార్మల్ బ్రాండ్స్ బాటిల్‌కు (750 ఎంఎల్) కనిష్టంగా రూ. 60-80 పెంచడం, ప్రీమియం బ్రాండ్స్‌కు రూ. 100-120 వరకు పెంచే చాన్స్ ఉంది. దీంతో ప్రతి నెలా ప్రభుత్వానికి అదనంగా దాదాపు రూ. 300 కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉంటుంది.

# ప్రతి కార్మికుడు కార్మిక శాఖ అందజేసే గుర్తింపు కార్డులు తీసుకోవాలి



□సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమీషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగ్ రావు

□ తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి

ఇది కద నిజం, రాజేంద్రనగర్: ఏఐటియుసి మరియు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాజేంద్రనగర్ మండలం సమితి ఆధ్వర్యంలో లేబర్ కార్డులు మరియు ఈ శ్రమ కార్డుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సిపిఐ రాజేంద్రనగర్ మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన మండల కార్యాలయం ఎఆర్ దేవరాజ్ భవన్ లో జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని వారు మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు రాజేంద్రనగర్ మండలంలో వివిధ లేబర్ అడ్డాలో లేబర్ కార్డు లేకుండా చాలా మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని భవన నిర్మాణ కార్మికులు అందరూ లేబర్ కార్డులు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులు ఎలా లబ్ధి పొందాలో వారు వివరించారు భవన నిర్మాణం కార్మికులు లేబర్ అడ్డాలు మండలంలో రాజేంద్రనగర్ లేబర్ అడ్డా హైదర్గూడా లేబర్ అడ్డా చింతల్ మెట్ లేబర్ అడ్డా బుద్వేల్ లేబర్ అడ్డాల నుంచి భవన నిర్మాణ కార్మికులకు రాజేంద్రనగర్ మండల సిపిఐ మరియు బిఓసి తరఫున 100 మందికి లేబర్ కార్డులు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి జె విజయ ఆనంద్ గౌడ్ మండల కౌన్సిల్ సభ్యులు కృష్ణ గంగారావు మధు నరసింహ భవన నిర్మాణ కార్మికులు అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ మండల నాయకుడు ఎం ఎన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


## ఇంటర్ మొదటి సంవత్సరంలో

# అమృత వర్షిణి ప్రతిభ

**: 466 మార్కులతో ఉత్తీర్ణత**

ఇది కద నిజం,ఏప్రిల్ 12, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో: తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు--2026లో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఆర్మూర్ అమృత వర్షిణి అద్భుత ప్రతిభ కనబరిచింది. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాన్ని నమోదు చేసింది. ఆమె సాధించిన మార్కుల వివరాలు ఇలా ఉన్నాయి: సంస్కృతంలో 99, మ్యాథమెటిక్స్ -1బి లో 75, మ్యాథమెటిక్స్ 1 ఏ లో 74, ఫిజిక్స్‌లో 60, కెమిస్ట్రీలో 60 మార్కులతో పాటు ఇంగ్లీష్ థియరీలో 78, ప్రాక్టికల్స్‌లో 20 మార్కులు సాధించి 'ఏ' గ్రేడ్‌తో ఉత్తీర్ణురాలైంది. అన్ని సబ్జెక్టుల్లోనూ విశేష ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన అమృత వర్షిణిని ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షాతిరేకాలతో అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన బీసీ నాయకులు



ఇది కద నిజం, ఏప్రిల్ 12 ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో: కామారెడ్డి జిల్లాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీసీ లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత నూతన గృహప్రవేశ కార్యక్రమం శుభప్రదంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల ప్రాంతాల నుంచి పలువురు బీసీ నాయకులు హాజరై గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కుల సాధన, సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీలకు రావాల్సిన న్యాయమైన హక్కులు దక్కే వరకు సంఘటిత పోరాటం కొనసాగించాలని పేర్కొన్నారు. అలాగే విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల్లో బీసీలకు సముచిత భాగస్వామ్యం కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, మండల కేంద్రానికి చెందిన కుమ్మరి యాదగిరి, బీసీ సంఘం ఉపాధ్యక్షులు నీలకంటి సంతోష్, జుక్కల్ నియోజకవర్గ అధ్యక్షుడు చాకలి అశోక్ రాజ్, బీసీ సంఘం సభ్యులు నవీన్, రాజేందర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కవితక్క నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

**జాగృతిలో చేరిన పులుమామిడి రజక సంఘం అధ్యక్షులు సిహెచ్. యాదగిరి**



ఇది కద నిజం ,హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన 'తెలంగాణ జాగృతి' మరింత బలోపేతమవుతోంది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఒక ముఖ్యమైన కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం పరిధిలోని పులుమామిడి గ్రామానికి చెందిన రజక సంఘం అధ్యక్షులు సిహెచ్. యాదగిరి తన అనుచరులతో కలిసి జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో సంస్థలో చేరారు. ఈ సందర్భంగా కవిత ఆయనకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని కాపాడటంలో కవిత పోషిస్తున్న పాత్రకు ఆకర్షితులయ్యే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు యాదగిరి వెల్లడించారు. ఈ సందర్భంగా సిహెచ్. యాదగిరి మాట్లాడుతూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై నిశిత విమర్శలు చేశారు. తెలంగాణ ప్రజలు కల్వకుంట్ల కవిత సమర్థవంతమైన నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడుతూ, అరవై ఏళ్ల పోరాట ఫలితంగా సిద్ధించిన తెలంగాణను ఈ ప్రభుత్వం మళ్లీ అరవై ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లిందని మండిపడ్డారు. అభివృద్ధి కుంటుపడిందని, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కవిత నాయకత్వంలోనే మళ్లీ తెలంగాణ తన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని యాదగిరి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.మాణిక్యం, సిహెచ్.నర్సిములు,సిహెచ్.గిరి, సిహెచ్.నాగేష్, స్వర్ణలత, రేణుక, మహేష్, విజయ్, శ్రీనివాస్, సరస్వతి, సాయికుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో భాగ్యరథి విద్యార్థుల విజయభేరి




ఇది కద నిజం ,హైదరాబాద్:ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో భాగ్యరథి డిగ్రీ & జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి కళాశాల కీర్తిని చాటారు. ప్రథమ సంవత్సరంలో బి. అస్మిత (MPC – 468/470), జి. విష్ణు తేజ (BiPC – 433/440), బి. శ్రీ లక్ష్మి (MEC – 491/500), మరియు అంబ్రిన్ బేగం (CEC – 485/500) టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరంలోనూ విద్యార్థులు అదే జోరును కొనసాగించి అత్యుత్తమ మార్కులు సాధించారు. BiPCలో అవేజ్ (993/1000), MPCలో అమృత్ మరియు శివం ప్రసాద్ (982/1000), CECలో శ్రావణి (981/1000) మరియు MEC విభాగంలో సానియా బేగం (979/1000) అసాధారణ మార్కులతో సత్తా చాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్. వెంకటరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతిలో సాధారణ మార్కులు వచ్చిన విద్యార్థులు సైతం సరైన మార్గదర్శకత్వం ఉంటే ఇంటర్‌లో విజేతలుగా నిలవగలరని నిరూపించామని, అటువంటి వారికి తమ కళాశాల ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరంలో ఉచిత విద్యను అందిస్తామని ప్రకటించగా, మరో డైరెక్టర్ కె. రామకృష్ణ ఎంసెట్, జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన వారికి నగదు బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థుల క్రమశిక్షణే ఈ విజయానికి పునాది అని జి. రమేష్ బాబు కొనియాడుతూ, విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రేమోన్మాది చేతిలో హత్య గురైన కీర్తన కుటుంబానికి అండగా ఉంటా..ఎమ్మెల్యే పుట్టా



కడపజిల్లా (ఇది కద నిజం)ఏప్రిల్ 12: ఖాజీపేట అగ్రహారంలో గత రెండు రోజుల క్రితం ప్రేమోన్మాది వెంకటేష్ చేతిలో అత్యంత దారుణంగా హత్యకు గురైన కీర్తన కుటుంబాన్ని కడపజిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు భూపేష్ రెడ్డి,ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే పుట్టా మాట్లాడుతూ..విద్యార్థి కీర్తనను గొంతు కోసి చంపడం దుర్మార్గం,బాధాకరం,అంటూ ఈ సంఘటన నామనసు కలచివేసింది అన్నారు. నా నియోజకవర్గంలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడు జరగలేదని,మరోసారి జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటానన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పురాణావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.ఈ కేసులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరికి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ఇందులో ఎలాంటి సందేహ పడాల్సిన అవసరంలేదని,బాధిత కుటుంబానికి మేము,మా పార్టీ,మాప్రభుత్వము అండగా ఉంటుంది అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున రావాల్సిన అన్ని సదుపాయాలు అందజేస్తామని,అలాగే నిందితునికి శిక్ష పడేలా పోలీస్ యంత్రాంగం చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఆదేశించానన్నారు.

# విజయవంతంగా ముగిసిన కడప సిఐటియు 10వ జిల్లా మహాసభలు




కడపజిల్లా(ఇది కద నిజం) ఏప్రిల్ 12:సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహ రావు అధ్యక్షతన సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) జిల్లా పదో మహాసభలు పాత రిమ్స్ నందు జయప్రదం జరిగినట్లు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు తెలిపారు. మహాసభ ప్రారంభ సూచికంగా ముందుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసులరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కే.శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీదేవిలు,అధ్యక్ష వర్గం వహించి మహాసభను నిర్వహించారు.మహాసభ ప్రారంభ సూచికంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలను సమీక్షించి, భవిష్యత్తు పోరాటాలను రూపకల్పన చేయాల్సినటువంటి అవసరం ఈ మహాసభ వేదిక మీద ఉన్నదని సూచన చేసి సలహాలు,సూచనలు అందజేశారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ నివేదికను ప్రవేశపెట్టారని తెలిపారు.ఈ మహాసభల ముగింపు సూచికంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ కడపజిల్లాలో సిఐటియు రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ఒకపక్క ప్రభుత్వంతోనూ మరోపక్కయాజమాన్యంతోను పోరాటం చేయడంలో సిఐటియు కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. అంతేగాకుండా ప్రభుత్వాలు కార్మిక వర్గంపై దాడి చేయడం దుర్మార్గమని తెలిపారు. కార్మికులకు సరైనటువంటి వేతనాలు ప్రభుత్వం ఇవ్వలేదనిఆరోపించారు.

కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపైన ప్రభుత్వాలు నిరంకుశంగా,నియంతృత్వంగా ఉన్నాయని ఆరోపించారు. అధికారం రాకమునుపు ప్రస్తుత ఉన్నటువంటి పాలకులు కార్మిక వర్గంపై అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి వ్యతిరేకంగా చేయడం చాలా దారుణమని ఘాటుగా విమర్శించారు. ఇట్లాంటి తరుణంలో మహాసభ భవిష్యత్తు ప్రణాళికనుతీసుకోవాల్సినటువంటి అవసరం ఉన్నదని తెలిపారు.సిఐటియు 17 వ రాష్ట్ర మహాసభలు నంద్యాలలో 17,18,19 తేదీల్లో జరుగుతున్నాయని తెలిపారు.మొదటి రోజు 17 న జరిగే మహాసభలకు కడప జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలకు సోహార్ద సందేశంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్,చిన్ని, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా,యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, బాబు విజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు సుమంత్, రవి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్వేష్,శివ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ చంద్రశేఖర్,తదితరులు జిల్లాలోని నాయకులు కార్యకర్తలు,సభ్యులు ప్రతినిధులు అన్ని రంగాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.జిల్లా మహాసభలను అద్భుతంగా జయప్రదం చేస్తారని తెలిపారు..

# నరసింహ స్వామిని దర్శించుకొన్న మాజీమంత్రి అంబటి రాంబాబు



నెల్లూరు జిల్లా రాపూరు(ఇది కద నిజం):- నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోనలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భక్తుల కొంగుబంగారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు దర్శించుకున్నారు. పెంచలకోన క్షేత్రానికి విచ్చేసిన అంబటి రాంబాబుకు.. ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారిని దర్శించుకున్న ఆయన, గర్భాలయంలోని లక్ష్మీనరసింహస్వామికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆదిలక్ష్మి అమ్మవారిని, ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛారణల మధ్య అంబటి రాంబాబుకు వేద ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు . అయినా వెంట వైసిపి నాయకులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి బొడ్డు మధుసూదన్ రెడ్డి, నరసింహ రెడ్డి, డాక్టర్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# కడపలో అసాంఘిక కార్యకలాపాల పైన డ్రోన్ పహారా..



కడప (ఇది కద నిజం): నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల సేవనం,బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. గంజాయి సేవనం,బహిరంగ మద్యపానం,అసాంఘిక కార్యకలాపాలుజరుగుతున్నట్లు సమాచారం ఉన్న అనుమానిత ప్రాంతాల్లో కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి పోలీసులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నింగి నుంచి నిఘా ఉంచుతూ,నేలపై పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి అనుమానితులను జల్లెడ పడుతూ గుర్తించే చర్యలు తీసుకుంటున్నారు.అనుమానిత ప్రాంతాల నుంచి పారిపోతున్న వ్యక్తులను డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తించి పట్టుకుని,వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నూతన వధూవరులకు నేదురుమల్లి ఆశీస్సులు



నెల్లూరు జిల్లా రాపూరు(ఇది కద నిజం):- నెల్లూరు జిల్లా రాపూరు మండలం రాపూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ పిట్టబోయిన వెంకటసుబ్బయ్య యాదవ్-సుదర్శనమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు సాయికృష్ణ-వైష్ణవిల వివాహం ఈ నెల 8వ తేదీ తిరుపతి లోని శ్రీనివాస కల్యాణ మండపంలో జరిగింది ఈరోజు రాపూరు పట్టణంలోని పిట్టబోయిన వారి నివాసంలో జరిగిన వివాహ రెసెప్షన్ కి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకూర్ రెడ్డి విచ్చేసి నూతనవధూవరులను అశ్విర్వదించారు..మీ దాంపత్య జీవితం సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు నెల్లూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి బొడ్డు మధుసూదన్ రెడ్డి,, నరసింహ రెడ్డి, పోలంరెడ్డి పెంచలరెడ్డి, మట్టేశీ మునేంద్ర యాదవ్, కలపాటి మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఖాదర్ భాషా పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



## టాలీవుడ్ కోడలిగా మృణాల్ ఠాకూర్?

### అల్లు అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు

టాలీవుడ్ సీనియర్ ప్రొడ్యూసర్, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ తనదైన శైలిలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ప్రతిభను కొనియాడుతూనే, ఆమె వ్యక్తిగత జీవితంపై ఆయన చేసిన సరదా కామెంట్స్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. మృణాల్ ఠాకూర్ నటనపై అల్లు అరవింద్ ప్రశంసల వర్షం కురిపించారు.



"మృణాల్ చాలా గొప్ప నటి. తన నటనతో అతి తక్కువ కాలంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. సీతారామం సినిమాతో తనేంటో నిరూపించుకుంది. తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది." అని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అల్లు అరవింద్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని గుర్తుచేశారు. గతంలో నేను ఒక హీరోయిన్‌ను మనస్ఫూర్తిగా దీవించాను. ఆ తర్వాత ఆమె మా వరుణ్ తేజ్‌ను పెళ్లి చేసుకుని మా ఇంటి కోడలైంది (లావణ్య త్రిపాఠి). ఇప్పుడు మృణాల్‌ను కూడా అలాగే దీవిస్తున్నాను. నువ్వు చక్కగా తెలుగు సినిమాలు చేస్తూనే, ఇక్కడే ఒక మంచి వాడిని చూసుకుని పెళ్లి చేసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లోనే సెటిల్ అవ్వాలని కోరుకుంటున్నాను" అని సరదాగా ఆకాంక్షించారు. ప్రస్తుతం ఈ సరదా కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## సంగీత ప్రపంచంలో తీవ్ర విషాదం

### లెజెండరీ సింగర్ ఆశా భోస్లే కన్నుమూత

సంగీత ప్రపంచంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. భారతీయ సంగీత శిఖరం, లెజెండరీ సింగర్, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత సింగర్ ఆశా భోస్లే(92) కన్నుమూశారు. కొద్దిరోజులుగా తీవ్రమైన అలసట, ఛాతీ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆశా భోస్లేను ఆమె కుటుంబ సభ్యులు శనివారం ముంబయి లోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి తరలించారు. అక్క వైద్యులు చికిత్స అందించినప్పటికీ ఆదివారం ఉదయం మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా తుది శ్వాస విడిచినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె అంత్యక్రియలు రేపు సాయంత్రం 4 గంటలకు శివాజీ పార్క్‌లో జరగనున్నాయి.



భారతరత్న లతా మంగేష్కర్ సోదరి అయిన ఆశాభోస్లే 1943లో మరాఠీ చిత్రంతో గాయనిగా ఎంట్రీ ఇచ్చారు. 70 ఏళ్ల సినీ ప్రస్థానంలో 20 భాషల్లో 12 వేలకు పైగా పాటలు పాటి శ్రోతలను అలరించారు. తనదైన గాత్రంతో యావత్ భారతాన్ని ఉర్రూతలూగించిన ఆశా భోస్లే తన కెరీర్?లో ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. వేలకొద్దీ పాటలతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన ఆమెకు భారత ప్రభుత్వం పద్మవిభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే వంటి అత్యున్నత పురస్కారాలతో గౌరవించింది. తన గాత్రంతో అలరించిన ఆశాభోస్లే మరణంతో సినిమా, సంగీత ప్రపంచంలో విషాదచాయలు అలుముకోగా, ఆమె మరణం పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## నా జీవితంలో అవి ఎప్పటికీ మర్చిపోలేని మధుర జ్ఞాపకాలు



టాలీవుడ్‌లో అతి తక్కువ సమయంలోనే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియాంక అరుళ్ మోహన్. నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ సుందరి, అటు అందంతోనూ, ఇటు అభినయంతోనూ తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది. రీసెంట్‌గా ఆమె నటించిన 'మేడ్ ఇన్ కోరియా' ఓటీటీలో భారీ విజయాన్ని సాధించడంతో ఆమె పేరు మారుమోగిపోతోంది. ఈ నేపథ్యంలో ప్రియాంక తన మనసులోని మాటలను ఒక ఇంటర్వ్యూ ద్వారా పంచుకున్నారు.

ప్రియాంక తన విద్యాభ్యాసం గురించి చెబుతూ.. తాను బయో టెక్నాలజీలో డిగ్రీ చేశానని తెలిపారు. అయితే చదువుకుంటున్న సమయంలో కూడా తన మనసంతా సినిమాలపైనే ఉండేదని, తెరపై నటిగా కనిపించాలన్నదే తన ఏకైక లక్ష్యమని చెప్పారు. చదువు పూర్తవ్వగానే తన కలను నిజం చేసుకునే క్రమంలో 'ఒంధ్ కథే హెళ్లా' అనే కన్నడ సినిమాతో నటనలో అడుగు పెట్టారు.

నాని, శర్వానంద్ వంటి హీరోలతో పనిచేయడం ద్వారా తాను నటిగా ఎంతో నేర్చుకున్నానని ప్రియాంక వెల్లడించారు. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో కలిసి 'ఓజీ'సినిమాలో నటించిన క్షణాలు తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని మధుర జ్ఞాపకాలని ఆమె ఎమోషనల్ అయ్యారు. కేవలం గ్లామర్ పాత్రలే కాకుండా, నటిగా తనలోని సత్తాను నిరూపించుకునే విభిన్నమైన పాత్రలు చేయడానికే తాను ఇష్టపడతానని ప్రియాంక స్పష్టం చేశారు. "నాకు సవాలు విసిరే పాత్రలంటేనే ఆసక్తి ఎక్కువ. అప్పుడే నటిగా మనల్ని మనం కొత్తగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. 'మేడ్ ఇన్ కోరియా' సినిమాలో అలాంటి ఒక అద్భుతమైన పాత్రను పోషించాను. ఆ మూవీ షూటింగ్ నాకు ఒక కొత్త అనుభవాన్ని ఇచ్చింది. నటిగా నన్ను నేను కొత్తగా తెలుసుకున్న" అని ప్రియాంక తన సినీ ప్రయాణం గురించి సంతోషంగా చెప్పుకొచ్చారు.

## చియాన్ విక్రమ్ 64 అప్డేట్

### 'లుక్ షూట్' స్టార్ట్ అంటూ పోస్ట్

తమిళ స్టార్ చియాన్ విక్రమ్ ప్రస్తుతం 'Chiyaan64' కోసం సిద్ధం అవుతున్నాడు. 96, మెయ్యాళగన్ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ప్రేమ కుమార్.సీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ బ్యానర్‌పై ఇషారి గణేష్, కుష్మితా గణేష్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని అఫీషియల్‌గా ప్రకటించిన తర్వాత నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. అయితే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి వర్క్స్ స్టార్ట్ చేసినట్లు తెలుస్తుంది.



తాజాగా గోకులం స్టూడియోస్‌లో 'Chiyaan64'కి సంబంధించిన 'లుక్ షూట్' జరిగింది. అలాగే దీనికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు మరిన్ని అప్డేట్స్ విక్రమ్ పుట్టినరోజు అనగా ఏప్రిల్ 17న వెలువడే అవకాశం ఉందని కోలీవుడ్ వర్గాల నుంచి సమాచారం. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన పోస్టులు వైరల్ అవుతుండగా.. ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.